జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 27-9-2025 పేజీలు : 14

కరీంనగర్ : జిల్లాలో బెల్టు షాపులు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. వాడవాడకూ ఏర్పాటు అవుతోండడంతో మందు బాబుల చేబులకు చిల్లులు పడుతున్నాయి. గ్రామాలు, తండాల్లో జోరుగా బెల్టుషాపులు, గుడుంబా అ మ్మకాలు సాగుతోండడంతో మందు ప్రియులు మత్తులో జోగుతున్నారు.

దసరా దగ్గర పడుతుండడంతో పండుగకు పట్టణ శివారు గ్రామాల్లో ఇప్పటికే గుడుంబా, బెల్లం దంపులు పెద్దఎత్తున దిగాయనే ఆరోపణలు వస్తున్నా.. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో మద్యం, గుడుంబా ఏరులై పారుతున్నా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అడపాదడపా తనిఖీలు నిర్వహిస్తూ, చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామా ల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం అ మ్మకాలు జోరుగా కొనసాగుతున్నా చోద్యం చూస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 5 గంటల నుంచే మద్యం అమ్మకాలు జరుగుతుండడంతో మద్యం ప్రియులు ఆ సమయంలోనే తాగి రోడ్లపై దొర్లుతున్నారని.. అయినా, ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాటి ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. రోజంతా మద్యం విచ్చలవిడిగా దొరుకుతుండడంతో వాటిని తాగిన మద్యం ప్రియుల ఇళ్లలో నిత్యం ఘర్షణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# బెల్టు షాపుల జోరు.. జనం బేజారు

- జిల్లాలో 1,224 కేసులు.. అయినా ఆగని దందా - విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు - ఆగని బెల్లం అక్రమ దందా - చోద్యం చూస్తున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ శాఖ



## కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు

- బల్మూరి వెంకట్ ఫ్లెక్సీని తొలగించిన నాయకులు
- అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా : బల్మూరి

హుజురాబాద్, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి : హుజరాబాద్ కాంగ్రెస్ లో నిగురుగప్పిన నిప్పుల ఉన్న వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.

4

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

చెరుకు రైతులతో ఉన్నతాధికారుల ముఖాముఖి సమావేశం

నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా పరిశీలించిన ఉన్నతాధికారులు

ఉన్నతాధికారులకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



మెట్ పల్లి, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి: మెట్ పల్లి డివిజన్ పరిధిలో మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను చెరుకు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమం లో శుక్రవారం రోజున పాల్గొనడానికి విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,...

మిగతా 7లో...



## స్థానిక" ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

మిగతా 5లో...

# బోగస్ ప్రచారాలు మానకో కౌశిక్ రెడ్డి

- పట్టణాల అభివృద్ధికి నిధులిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం
- హుజురాబాద్ పట్టణానికి 15కోట్లు,జమ్మికుంట పట్టణానికి 15కోట్లు మంజూరు
- ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఎం చేశావ్
- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్



**జమ్మికుంట, సెప్టెంబర్26 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఉప ఎన్నికల తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి సంబంధించి రూపాయి నిధులు కూడా విడుదల కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల్లో ఇన్చార్జిగా హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల అభివృద్ధికి 30 కోట్లు,ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా 10 కోట్లు,హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా మరో కోటి ఎనిమిది లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను ఆయన రిలీజ్ చేశారు. నిధులు మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో బోగస్ ప్రచారాలు చేస్తూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని, ఉప ఎన్నిక తర్వాత ఎమ్మెల్సీగా అయిన నాటినుండి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ విప్ గా కొనసాగుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని, చిత్తశుద్ధి ఉంటే ఎన్ని నిధులు మంజూరు చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,ఇన్చార్జిగా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత నియోజకవర్గ అభివృద్ధి గురించి పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందించి వారు నిధులు మంజూరు చేశారని,విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ హుజురాబాద్ కు ఐటీఐ (ఏటీసీ) కాలేజీ కూడా మంజూరు చేసిందని తెలిపారు.ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో వీణవంక నుండి నరసింగాపూర్ వెళ్లాల్సిన ప్రధాన రహదారిని పూర్తి చేయలేని కౌశిక్ రెడ్డి 30 కోట్ల నిధులు తెచ్చారు అనడం హాస్యాస్పదమని,సొమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానిదైతే కేసీఆర్ ఇప్పించినట్టు బిల్డప్ కొట్టడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుచొప్పరి సదానందం

**ముత్తారం సెప్టెంబర్ ,26 (ప్రజా జ్యోతి)**



మండలంలోని కేశనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డు ప్రారంభించిన మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు బాగోలేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తెలుపగా వెంటనే సిసి రోడ్డు మంజూరు చేయించారని అన్నారు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెగడ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిందం సదానందం, బుర్ర రవీందర్, సింగనవేన సమ్మయ్య, కలవేన లింగయ్య, గూట్ల శంకర్, సాగర్ల మల్లేష్, బల్ల సమ్మయ్య, ఎస్సీ సెల్ కల్లేపల్లి భాస్కర్,పెరిక దేవేందర్,రామగళ్ళ కొముం య్య,పత్యం అర్జున్, కల్లేపల్లి మధుకర్,కలవేన పవన్,ఇనుముల ఓదెలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 లో నీటమునిగిన సైట్ ఆఫీసులు

**రామగిరి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఓసీపీ-2లోని పలు సైట్ ఆఫీసులు నీటమునిగిపోయాయి. నిన్న కాలువ తెగిపోవడంతో మైన్ మేనేజర్ ఆఫీస్, వెల్ఫేర్ సెక్షన్, క్యాంటీన్, మ్యాన్‌వే, సైట్ ఆఫీస్, సర్వే ఆఫీస్, ఎస్.ఎం.ఈ సెక్షన్‌లోకి భారీగా నీరు చేరింది. దీంతో ఆఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫైళ్లు, పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నాయి.ఈ ఘటనపై ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సారీ వర్షకాలంలో ఇదే సమస్య ఎదురవుతోందని, భవిష్య త్తులో పనులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చ రించారు. ఈ ఆఫీసులన్నీ డౌన్‌లో ఉండటం వల్ల ఎత్తుగా నిర్మించాల్సిన అవసరం ఉందని, బలమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఉద్యోగుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీటమునిగిన ప్రదేశాలను పరిశీలించిన వారిలో కేంద్ర కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్ ఉన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా బస్టాండ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నిర్మూలన కోసం భూస్వాములకు ఎదురొడ్డి సాయుధ పోరాటం చేసిన ధీరవనితగా చరిత్రలో నిలిచిన చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలనే సంకల్పంతో పాల్గొన్న ఎస్బి సిహెచ్ గణేష్ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఎల్ల బాల్రెడ్డి శ్రీనివాస సరావు డీటి నరసింహులు నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రజక నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత సేవలో ప్రభుత్వ విప్

**కోనరావుపేట: సెప్టెంబర్.26(ప్రజాజ్యోతి)**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు సందర్భంగా ముందుగా వారికి మండప నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో అతని వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు జూకుంట మల్లేశం సంద్యాల సాగర్ ప్రేమ్ చందు గుమ్మడి రావు జవ్వాజి రాములు వేణు రెడ్డి ఉస్మాన్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత హెరిటేజ్ విద్యార్థి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26( ప్రజాజ్యోతి)**



ఈ నెల 27 నుంచి 29 వరకు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని నిజాం కాలేజ్ లో అండర్ 12 విభాగంలో జరగనున్న 17వ జాతీయ స్థాయి మినీ బాల బాలికల హండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎ.హాస్య పటేల్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ బాలికల ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపా ధ్యాయులు గోపీకృష్ణ,సమన్వయకర్తలు వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.అమరేందర్, ఎస్.రాజు అభినందించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి:**



తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురా లు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా సీపీ మాట్లాడుతూ నిరంకుశంగా వ్యవహరించిన రజాకార్లకు, జమీందార్లకు, దొరలకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఆమె చేసిన పోరాటాలను కొనియాడారు.ఆమె చేసిన భూపోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు ఏ.ఆర్.ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 26: (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా చాకలి ఐలమ్మ ఆశయాలను కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ,బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి,కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,జూపల్లి రాజేశ్వర్ రావు,మునిగేలా రాజు, పొన్నం లక్ష్మణ గౌడ్,బైరినేని రాము, లచ్చయ్య,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26( ప్రజాజ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలంలో ని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ప్రగతి యూత్, అసోసియేషన్ వారిచే రాత్రి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు .అమ్మవారికి ఒడిబియ్యం, కట్నకానుకలు సమర్పించుకున్నరూ.

## ఆలయ ఫౌండేషన్ కృత్రిమ కాలు అందజేత

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 26



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి సమ్మయ్య కు కాలు తీసివేయబడింది ఆలయ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు కల్లేపల్లి సాగర్ దృష్టికి తీసుకెళ్లగా ఆలయ ఫౌండేషన్ చైర్మన్ సీనియర్ ఐఏఎస్ అధికారి వారికి పనులు నరహరి దృష్టికి తీసుకెళ్లి ఉచితంగా కాలును అమర్చారు సహాయ సహకారాలు అందజేసిన ఆయనను కుటుంబీకులు గ్రామస్తులు శుక్రవారం రోజునఅభినందించారు ఈ కార్యక్రమంలో తాండ్ర అనిల్ కరుణాకర్ సాయి రాజేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాత్రోత్సవాల్లో కుంకుమ పూజ



ఇల్లందకుంట,సెప్టెంబర్26 (ప్రజాజ్యోతి):
ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు లో దుర్గ యువ యూత్ యదా దనుంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళ భక్తులు కుంకుమ పూజలు చేసి, అమ్మవారి కి అలంకారాలు చేశారు. భక్తులు మొకులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళ భక్తులతో పాటు స్వాములు వెనిశెట్టి నాగరాజు, యంసాని సునీల్, కొక్కుల వినయ్, కొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ కు ఎంపికైన విద్యార్థికి అభినందన



చొప్పదండి, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందిన జాతర కొండ కౌశిక్ నవోదయ కు ఎంపిక కావడంతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు విద్యార్థిని సన్మానించి అభినందించారు. స్థానికులు జాతరగొండ సతీష్, సువర్ణల కుమారుడైన కౌశిక్ స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 4వ తరగతి వరకు చదివాడు. ప్రతిభ రమేష్ ఆధ్వర్యంలో నవోదయ కోచింగ్ తీసుకున్నాడు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రతిభ రమేష్ ను కూడా అభినందించారు. ఎందరో పేద విద్యార్థులకు లాభాపేక్ష లేకుండా గత 30 సంవత్సరాల నుండి నవోదయకు కోచింగ్ ఇస్తున్న మెలుమూరి రమేష్ (ప్రతిభ రమేష్) ను సన్మానించారు.

## ప్రతిజ్ఞ చేసిన మండల సమాఖ్య మహిళలు

ధర్మారం సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతిన్యూస్):
ధర్మారం మండలంలోని మండల సమైక్య ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ,ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం,సీసీ సత్యనారాయణ మండల సమైక్య సిబ్బంది, మండల సమాఖ్య వివో అధ్యక్షురాలు హాజరయ్యారు.



# మహిళా పోలీసులకు అవగాహన సదస్సు





కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మహిళా పోలీసులకు ఆత్మస్థైర్యాన్ని,వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శుక్రవారం అస్త్ర కన్వెన్షన్ హాలులో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరై మాట్లాడుతూ.ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించిన మూడు రోజుల మహిళా నారీ శక్తి కార్యక్రమ సారాంశాన్ని జిల్లాలు,కమీషనరేట్లలో అమలు చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.పోలీసు శాఖలో 33 శాతం మహిళా నియామకాలు జరుగుతుండడం వలన, బాధిత మహిళలకు మహిళా పోలీసులు అందుబాటులో ఉండటం ద్వారా వారికి మరింత ఆత్మస్థైర్యం లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.మహిళా పోలీసులను బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ధర్నాలు, రాస్తా రోకోలు వంటి శాంతి భద్రతల విధులతో పాటు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడంలో మరింత క్రియాశీలంగా భాగస్వామ్యం చేస్తాయన్నారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ పరిపాలన,భీంరావు ఏ.ఆర్.,ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి, శ్రీనివాస్,జి ,వెంకట స్వామి, ఇన్స్పెక్టర్లు శ్రీలత,ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి,రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,కిరణ్, కమీషనరేటులోని మహిళా పోలీసు సిబ్బంది ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు వినతి

**మంత్రులు కు మేమోరండం అందజేసిన లాయర్లు**

**సానుకూలంగా స్పందించిన మంత్రులు**

జమ్మికుంట, సెప్టెంబర్26 (ప్రజాజ్యోతి):
జమ్మికుంట,వీణవంక,ఇల్లందుకుంట మండలాలకు సంబంధించి జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబుకు మెమోరండం అందజేశారు లాయర్లు.శుక్రవారం రోజున హైదరాబాద్ నగరంలోని మినిస్టర్ క్వార్టర్స్ వారిని సుమారు 30 మంది లాయర్లతో కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగళ పవన్ కుమార్,ఎభూషి లింగారెడ్డి,నక్క



సత్యనారాయణ,మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతాల శ్రీనివాస్,రావిగంటి మధు బాబు,పిట్టల రాజేష్,అబ్బరవేణి రాజు,యంగల లింగమూర్తి,గూడేపు వంశీ కృష్ణ,గుండా వరప్రసాద్,మారపల్లి శ్రీధర్,దుడపాక శ్రీనివాస్,గోపరాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

# సహకార సంఘాలతో వ్యాపార వైవిధ్యం సాధ్యం

**- నూతన ఒరవడితో సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం..**

**- మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సహకార సంఘం మరింత అభివృద్ధి - సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారానే వ్యాపార వైవిధ్యం సాధ్యమవుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 87వ సర్వ సభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాలు ఆకాశమే హద్దుగా ఏ వ్యాపారమైనా చేయవచ్చని అన్నారు. ఇందులో భాగంగానే ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ గుంజపడుగు గ్రామ శివారులో 4 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని అన్నారు. రూ.3.50కోట్లతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంఘానికి సంవత్సరానికి సుమారు 50లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవి కాలాన్ని రెండు మార్లు పెంచి తమపై ఎంతో బాధ్యతను పెంచిందని అన్నారు. బి గ్రేడ్ లో కొనసాగుతున్న మంథని సహకార సంఘం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఏ గ్రేడ్ లోకి వచ్చిందని అన్నారు. అలాగే గతం లో ఎప్పుడు కూడా సంఘ సభ్యులకు డివిడెండ్ ఇవ్వలేదని, సంఘ చరిత్రలోనే తమ పాలకవర్గం మొట్టమొదటి సారి డివిడెండ్ ప్రకటించి%శీ%దని అన్నారు. సహకార సంఘం పురోభివృద్ధికి తాము, తమ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. కరోనా లాంటి విపత్తు కాలం లో కూడా సహకార సంఘ ద్వారా రైతులకు ఏ ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం లో నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సంఘం ద్వారా నాగారం శివారు లో రైస్ మిల్ ఏర్పాటుకు అన్ని అనుమతులు లభించాయని, రహదారి సమస్య పరిష్కారం కాగానే మిల్లు నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సంఘ చైర్మన్, కార్యదర్శి ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. మొట్టమొదటి సారిగా సంఘానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, డైరెక్టర్ మేదరవేన ఓదెలు ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, సభ్యులు మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్. దాసరి లక్ష్మి-మొండయ్య. ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, టీజీఈఆర్సి సలహాదారు' శశిభూషణ్ కాచే, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, ఘాడిద గణేష్, బెజ్జంకి దిగంబర్, రామడుగు మారుతీ, నామని సుగుణ, నాగుల రాజయ్య, ఎరుకల ప్రవీణ్,గొల్లపల్లి శ్రీనివాస్,సాదుల శ్రీకాంత్, బడికెల లింగయ్య పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు శిక్షణ

**కోనరావుపేట:సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక సంస్థల ఎన్నికలు 2025 అనే అంశంపై 160 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు గణేష్,అంజయ్య లు ప్రిసైడింగ్ అధికారులకు త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల నిర్వాణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయని వారికి వివరించారు. ఇందులో ఒక దశలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక, రెండవ దశలో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఇట్టి ఎన్నికలు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి



ప్రిసైడింగ్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఓటరు ఓటు వేసే విధానం,ప్రతి ఓటరు ఎడమ చేయి చూపుడు వేలుకు ఇంకు తప్పనిసరిగా పెట్టాలని తద్వారా మరో ప్రాంతంలోని పోలింగ్ బూత్ లో ఓటు వేయకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి,తహసీల్దార్ వరలక్ష్మీ, ఎంఈఓ మురళి నాయక్,పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన నిప్పు కనిక : చాకలి ఐలమ్మ

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నరేష్**



**ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 26 :**
భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన నిప్పు కనిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సమత గ్రంథాలయంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుర్గం ప్రమీల నరేష్ దంపతులు హాజరై సమతా సైనిక దళ్ సభ్యులతో కల్సి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఎంతో సంతోషం ఉందన్నారు. నేటి యువత మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, బెక్కం నిఖిల్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి)**
కరీంనగర్ టీఎన్జీవోల సంఘం భవనంలో తెలంగాణ ఆడబిడ్డల ఆధ్యాత్మిక, సాంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి సంగెం లక్షణ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికిజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ ,లక్ష్మీ కిరణ్ మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ లు హాజరయ్యారు. మహిళా ఉద్యోగులు తమ తమ బతుకమ్మలను తీసుకువచ్చి సాంప్రదాయ బతుకమ్మ పాటలతో, పూల అందాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. బతుకమ్మతో టీఎన్జీవోల సంఘం భవనం కళకళలాడింది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవం, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీక. మహిళలు ఉద్యోగాల్లోనూ, కుటుంబాల్లోనూ సమానంగా వెలుగొందుతున్నారని తెలిపారు. ఇలాంటి పండుగలు మహిళా శక్తిని ప్రపంచానికి చాటుతాయి" అన్నారు.పోలీస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం మాట్లాడుతూ "టీఎన్జీవోలు సంఘం నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి. సమాజానికి కూడా ఇవి ఒక స్ఫూర్తి" అని అన్నారు.ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ "ఉద్యోగులు కేవలం సేవలకే పరిమితం కాకుండా, సాంస్కృతిక విలువలను కాపాడుతూ బతుకమ్మ పండుగను ఘనంగా జరపడం ఎంతో ప్రశంసనీయం" అన్నారు.జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి కిరీటమణి. ఈ పండుగలో ఉద్యోగులు, మహిళలు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకం" అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, హరికృష్ణ, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, నగేష్ గౌడ్, సునిత, శైలజ, సుస్మిత, వెంకట్ రెడ్డి, అజ్గర్ అలి కరుణాకర్ లవ కుమార్ కమలాకర్ శ్రీనివాస్ కామ సతీష్ గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో భగ్గుమన్న వర్గ విభేదాలు

**- బల్మూరి వెంకట్ ఫ్లెక్సీని తొలగించిన నాయకులు**

**- అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా : బల్మూరి**



**హుజురాబాద్, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి :**
హుజరాబాద్ కాంగ్రెస్ లో నివురుగప్పిన నిప్పుల ఉన్న వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. శాసనసభ ఎన్నికల అనంతరం నుండి కొనసాగుతున్న వర్గ విభేదాలు శుక్రవారం చాకలి ఐలమ్మ సాక్షిగా బయటపడ్డాయి. కాంగ్రెస్ పార్టీలో గత కొంతకాలంగా నాయకులు రెండు వర్గాలుగా విడిపోయారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని పాత ఇంచార్జి, కొత్త ఇన్చార్జిల పేరుతో రెండు వర్గాలుగా విడిపోయి రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు. రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ను ఆహ్వానించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవును సైతం ఆహ్వానించేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. దీంతో తప్పేది లేక బల్మూరు వెంకట్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీంతో ఆగ్రహించిన ప్రణవ్ వర్గానికి చెందిన నాయకులు ఆ ఫ్లెక్సీని తొలగించాలని పట్టుపట్టారు. వేదిక సంఘ నాయకులు ఆ ఫ్లెక్సీని తొలగించారు.

## జయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న డిఎస్పి రఘు చందర్, పట్టణ సీఐ కరుణాకర్

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి)**



జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో లలిత దేవి అలంకరణలో దుర్గ దేవి 5 రోజు శుక్రవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి

**జగిత్యాల, సెప్టెంబర్26,ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతను కలెక్టరేట్ లో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జీ ఆకుల సంజయ్ రెడ్డి కలిసినట్టు తెలిపారు. జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతతో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

## విశ్వఖర్మ సంఘము వారిచే ఏ ఎస్ ఐ రాజేశుని శ్రీనివాసుకి సన్మానం

**జగిత్యాల, సెప్టెంబర్26,ప్రజాజ్యోతి**



ఇండియన్ పోలీసు అవార్డ్‌కు ఎంపికైన జగిత్యాల స్పెషల్ బ్రాంచ్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న రాజేషుని శ్రీనివాస్ ని జగిత్యాల విశ్వఖర్మ సంఘం సభ్యులు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ దంపతులను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో విశ్వఖర్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబికా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణం వాణి నగర్ లోని ధర్మశాల ఆవరణలో నెలకొలిపిన అమ్మవారు దుర్గామాత శ్రీ భ్రమరాంబికా దేవి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నవరాత్రుల ఐదవ రోజు లో భాగంగా శుక్రవారం రోజున అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత భక్తులకు దర్శనమిచ్చారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు ప్రతి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో దుర్గమ్మను అన్నపూర్ణా దేవి అలంకరణలో దర్శించుకుని అన్నదానం చేసే కార్యక్రమంలో పాలు పంచుకొని సౌభాగ్యం పొందాలని భక్తులు విశ్వసిస్తారు.అన్నపూర్ణాదేవిని అన్నాన్ని ప్రసాదించే మాతృమూర్తిగా భావిస్తారు.ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబికా సేవాసమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి మందిరంలో బతుకమ్మ సంబరాలు

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మి గణపతి మందిరం లో గురువారం రాత్రి బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. వందలాది మహిళా భక్తులు బతుకమ్మ వేడుకలలో పాల్గొని బతుకమ్మ ఆడినారు.వచ్చిన భక్తులు అందరికి నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీ రావు, సామజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు



**జగిత్యాల,సెప్టెంబర్26, ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావుపేట గ్రామంలో దుర్గ నవరాత్రుల ఉత్సవాలు లో భాగంగా శివాలయం ఆవరణలో నెలకొలిపిన దుర్గ మాత అమ్మవారి వద్ద గ్రామ ఆడపడుచులు కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాతలందరికీ సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు.. ఈ కార్యక్రమంలో శ్రీ పుప్పాల రాజిరెడ్డి, మూడ పెళ్లి వేణు, గుగ్గిల శివకుమార్, గాజోజి ప్రసాద్, ఆరి పెళ్లి శ్రీనివాస్, దేశెట్టి అరవింద్, గొర్రె రాజేశం, నాగపురి అజయ్, మానేరు సురేష్, చిప్ప శ్రీనివాస్ అధ్యక్షత వహించి కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# స్థానిక" ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**


**ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**
నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఆరాధన వాసవీ మాతకు కరెన్సీతో అలంకారం

**గొల్లపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**
శారదా నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గొల్లపల్లిలో విశేష భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతుల భూమయ్య సారథ్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలలో గ్రామ ప్రజలు, భక్తులు, సాంఘిక సేవకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాసవీ మాతను విశేషంగా అలంకరించి, భక్తుల మనసులను ఆకట్టుకునే విధంగా కరెన్సీ నోట్లతో గజమాల కట్టారు. ఈ ప్రత్యేక అలంకారముతో అమ్మవారు మరింత మహిమాన్వితంగా దర్శనమిచ్చారు. భూమయ్య మాట్లాడుతూ ఈ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా సామాజిక ఐక్యత, భక్తి, సేవాస్ఫూర్తి పెంపొందించడానికి వేదికవుతాయని పేర్కొన్నారు. నవరాత్రులు అనేవి వాసవీ మాతను




తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో ఆరాధించడం ద్వారా సత్యం, ధర్మం, శాంతి, శక్తి అనే విలువలను ఆచరణలో పెట్టడానికి సమయం అని ఆయన వివరించారు. ఉత్సవ సందర్భంలో భక్తులు ఘనంగా పూజలు చేసి, భజనలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. మహిళలు సంప్రదాయబద్ధంగా కొలువయ్యే బొమ్మలతో బతుకమ్మలు ఆడగా, చిన్నారులు నవరాత్రి ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అమ్మవారిని కరెన్సీ గజమాలతో అలంకరించడం భక్తులు ధనసమృద్ధి, ఆనందం, శక్తి కలగాలని కోరుకుంటూ చేసిన ప్రత్యేక ఆరాధన అని నిర్వాహకులు తెలిపారు. ప్రజలందరూ ఒకే తాటిపై కలిసి వచ్చి పూజలు చేయడం గొల్లపల్లి సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. భక్తి, భవ్యత, సమైక్యతతో సాగిన ఈ దసరా నవరాత్రి ఉత్సవాలు గ్రామానికి విశేష ఆకర్షణగా మారాయి.

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు**

**జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**జగిత్యాల,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి**
తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతుకమ్మని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అలాగే అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.



# ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్,26,(ప్రజాజ్యోతి)**
ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి.గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్ సందేశాలు లేదా లింకులను నమ్మి ఎవ్వరూ తమ క్రెడిట్ కార్డ్ వివరాలు, ఓటీపీలు, పిన్ నంబర్లు చెప్పకూడదని సూచించారు. %=దీూ%, ఆక్సిస్, హదఫక్ తదితర ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.ప్రజలు జాగ్రత్తలు పాటించకపోతే పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ లేదా సందేశం ద్వారా వ్యక్తిగత వివరాలు అడగవు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే కాల్‌ను డిస్కనెక్ట్ చేసి, 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.అంతేకాకుండా అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలు చేయాలి అని అనుమానాస్పద లింకులు ఫేక్ యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు.

సైబర్ మోసగాళ్లు ఉపయోగిస్తున్న పద్ధతులు

1 బ్యాంకు ఉద్యోగులమని చెప్పి ఫోన్ చేసి %యూ,ా×చీ, జుఎ% అడగడం.

2 క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుతామని లోన్ మంజూరు చేస్తామని చెప్పి వ్యక్తిగత వివరాలు అడగడం.

3 SMS లేదా ఇమెయిల్ లో నకిలీ లింకులు పంపించి వాటిలో క్లిక్ చేయగానే కార్డు వివరాలు దొంగిలించడం.

4 ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, నకిలీ యాప్‌లు ద్వారా డబ్బులు బదిలీ చేయించడం.

**క్రెడిట్ కార్డు మోసాలను నివారించడానికి జాగ్రత్తలు**
కార్డు వివరాలను గోప్యంగా ఉంచండి: బ్యాంక్ ఉద్యోగులమని చెప్పి ఎవరైనా ఫోన్ చేసినా ఈ-మెయిల్ పంపినా మీ క్రెడిట్ కార్డు నంబరు సీవీవీ, పిన్ లేదా ఓటీపీ వంటి వివరాలను ఎప్పుడూ చెప్పవద్దు.

**లింకులను క్లిక్ చేయవద్దు**
ఎస్సెమ్మెస్, వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకండి.లావాదేవీల నోటిఫికేషన్లు: మీ కార్డుతో జరిగే ప్రతి లావాదేవీకి నోటిఫికేషన్లు వచ్చేలా చూసుకోండి. అనుమానాస్పద లావాదేవీ కనిపిస్తే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి.

అప్రమత్తంగా ఉండండి ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల కోసం అన్వేషించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. నకిలీ వెబ్‌సైట్లు లేదా ఆఫర్ల పట్ల జాగ్రత్త వహించాలి.మోసానికి గురైతే ఏం చేయాలి: మోసపోయినట్లు తెలిసిన వెంటనే బ్యాంకుకు ఫోన్ చేసి మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయించండి.1930 నంబర్ కి కాల్ చేయండి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ **www.cybercrime.gov.in** లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండి.

# స్వస్థనారీ స్వస్థ పరివార అభియాన్ భాగంగా ఐఎంఏ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం

**జిల్లా ఉపవైద్యాధికారి డా.ఎన్ శ్రీనివాస్**

**పేద మహిళలకు ఉపయోగకరం ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డా. గీతిక**

**12 రక్తదాన శిబిరాల ద్వారా 328 యూనిట్లను ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కి అందించాం ఐఎంఏ అధ్యక్షులు డా జి హేమంత్**

**రక్తదానాన్ని చేసిన వారికి ఐఎంఏ తరపున అభినందనలు ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్**



**జగిత్యాల, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్వస్థనారి స్వస్థత పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డా జి హేమంత్ ప్రారంభించారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ, ఒక సామాజిక బాధ్యత గా భావించి గత సంవత్సర కాలంగా ప్రతి నెల చివరి వారంలో రక్తదార శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఇవాళటి రక్తదాన శిబిరంతో కలిపి మొత్తం 12 రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా 328 యూనిట్లను ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కి మా యొక్క ఈ రక్తదాన శిబిరాల ద్వారా వారికి సమకూర్చడం జరిగింది.అటువంటి బ్లడ్ యూనిట్లు అన్నీ కూడా పేద ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. గత సంవత్సర కాలంగా సహకరిస్తున్నటువంటి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి, అదేవిధంగా రక్తదానం కోసం వస్తున్నటువంటి యువతి యువకులు అందరికి కూడా ఐఎంఏ జగిత్యాల శాఖ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా జి హేమంత్ అన్నారు.స్వస్థనారీ స్వస్థ పరివార అభియాన్ అనే కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అన్ని నగర గ్రామాలలో కూడా నిర్వహించడం జరుగుతుంది అని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నీలారపు శ్రీనివాస్ అన్నారు. ఆ క్రమంలో భాగంగా మహిళలకు, బాలికలదరికి కూడా రక్తహీనత, బీపీ, షుగర్ ఇట్లా అనేక రకాలైనటువంటి వ్యాధుల కోసం స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుంది. ఆ క్రమంలోనే ఇప్పటివరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మల్యాల్లో ఒక హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మహిళలందరికీ బిపి షుగర్ స్క్రీనింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా నర్సింగాపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో బాలికలందరికి కూడా రక్తహీనతను గుర్తించి పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఇక ఇవాళ ఆ కార్యక్రమంలో భాగంగానే వారు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా అభినందనీయం. రానున్న రోజుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు అనేకము వారు చేస్తూ ఉండాలని వాటిలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలియజేస్తున్నాను అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నీలారపు శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాలశాఖవారు తీసుకుంటున్నటువంటి చొరవ కారణంగా ప్రతి నెల చివరి వారంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కారణంగా బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు అనేటివి కొరత లేకుండా గత సంవత్సర కాలంగా నడుస్తుంది అని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డాక్టర్ గీతిక అన్నారు. ఇది ముఖ్యంగా పేద మహిళలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంది. బ్లడ్ బ్యాంక్ డిపార్ట్మెంట్ తరపున ఐఎంఏ జగిత్యాల శాఖకు అభినందనలు తెలియజేస్తున్నాను అని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డా గీతిక అన్నారు. ఈ 12వ మెగా రక్తదాన శిబిరంలో జగిత్యాల, పరిసర గ్రామ ప్రజలకు చెందినటువంటి యువకులు 20 మంది రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానాన్ని చేయడం జరిగింది వారందరికీ కూడా ఐఎంఏ జగిత్యాల శాఖ తరపున అభినందనలు తెలియజేస్తున్నాను అని ఐ ఎం ఏ ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస రెడ్డి అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో కోశాధికారి డా కోటగిరి సుధీర్ కుమార్, ఇతర ఐఎంఏ వైద్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూకపెల్లి సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా బోనాలు



**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణానికి సమీపంలో నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ గుట్టపై కొలువై ఉన్న చదువుల తల్లి కోరిన కోరికలు నేరవేర్చే భక్తుల కొంగు బంగారం శ్రీ సరస్వతి దేవి ఆలయంలో 2025 సెప్టెంబర్27 శుక్రవారం రోజున దసరా ఉత్సవాల్లో ఐదవ రోజు నా అమ్మవారికి అర్బన్ కాలని ప్రాంత ప్రజలు నియమ నిష్ఠలతో బియ్యం బెల్లం పాలు పదార్థాల చేసిన బంగారు బోనాన్ని ఉదయం అమ్మవారికి సమర్పించారు తదుపరి హోమం ను నిర్వహించారు హోమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు మధ్యా హన్నాం విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల అర్బన్,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో కలిసి జిల్లా కేంద్రాలలో ఐటిఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏటిసి గా ఏర్పాటు చేయగా శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చే ప్రారంభం కానున్న ఏటీసీ కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం దాదాపు 45 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఏటీసీ కేంద్రానికి అవసరమైన సాఫ్ట్వేర్, యంత్రాలు, మానవ వనరులను సమకూర్చడం జరిగిందని ,యువతకు వృత్తి విద్య నైపుణ్యం కలిగి ఉద్యోగాలలో తప్పనిసరి ఉపాధి అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.నూతన సాంకేతికత తో విద్య బోధన,ప్రాక్టికల్ ఏటిసి ప్రత్యేకత అని,జగిత్యాల జిల్లా యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ నాయకులు మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్,ఎమ్మార్వో వరంధన్, ఎంపీడీవో రమాదేవి,ప్రిన్సిపాల్ రవీందర్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు చాంద్ పాషా,శ్రీలత రామ్మోహన్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,యూత్ నాయకులు శరత్ రావు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మెట్ పల్లి,సెప్టెంబర్ 26,ప్రజా జ్యోతి:**
ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ మాట్లాడుతూ..హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**బీర్ పూర్, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి)**



ప్రభుత్వ జూనియర్ కళాశాల బీర్ పూర్ లో ప్రిన్సిపల్ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడు తూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో అధ్యాపకులతోపాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని అదేవిధంగా ప్రభుత్వము ఇంటర్ విద్యారంగంలో తీసుకువస్తున్న నూతన మార్పులను ముఖ్యంగా డిజిటల్ క్లాసులు ముఖ గుర్తింపు అటెండెన్స్ మరియు కళాశాల మరమ్మత్తుల కోసం నిధుల కేటాయింపు మొదలైన వాటి గూర్చి వివరించడం జరిగింది. విద్యతోపాటు విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధి కొరకై ప్రతివారం మూడు క్లాసులు, ఆటలు, యోగ, ధ్యానము కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఇట్టి సమావేశంలో తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కార్పెంటర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాధుల శ్రీనివాస్

**కోరుట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి**



దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం రోజున దుర్గా మాత అమ్మవారికి శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాధుల శ్రీనివాస్ కార్యవర్గంతో కలిసి పట్టు వస్త్రాలు, కట్నకానుకలు సమర్పించుకున్నారు.ఈ కార్యక్ర మంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాధుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మదనపల్లి భూమయ్య, కోశాధికారి ఎదులాపురం లక్ష్మీనారాయణ, సలహాదారు శ్రీ గద్దె చంద్రశేఖర్, సంఘ సభ్యులు శ్రీమంతుల సత్యం, బెజ్జారపు కళ్యాణ చార్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**చెరుకు రైతులతో ఉన్నతాధికారుల ముఖాముఖి సమావేశం**

**నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా పరిశీలించిన ఉన్నతాధికారులు**

**ఉన్నతాధికారులకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**





**మెట్ పల్లి, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:**
మెట్ పల్లి డివిజన్ పరిధిలో మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను చెరుకు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమం లో శుక్రవారం రోజున పాల్గొనడానికి విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ రఘునందన్ రావు, డైరెక్టర్ ఆఫ్ షుగర్ ఇండస్ట్రీస్ సిహెచ్ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన చెరుకు రైతుల ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చెరుకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు చెరుకు ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి కమిటీ సభ్యులు ఉన్నతాధికారులతో ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది. ఇప్పటివరకు ఫ్యాక్టరీ ప్రైవేట్ ఆదినంలో ఉండగా ప్రభుత్వం ఫ్యాక్టరీ పై ఉన్న 172 కోట్ల బకాయిలు తీర్చింది.పునః ప్రారంభించడానికి కావలసిన సాంకేతికంగా,స్థానికంగా ఉన్న సమస్యలపై అధికారులు ప్రభుత్వానికి నివేదించనున్నారు.జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం,మెట్పల్లి,కోరుట్ల, కథలాపూర్,జగిత్యాల మండలాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని కొన్ని మండలాలు, నిర్మల్ జిల్లా లోని కొన్ని మండలాల రైతులకు చెరుకు ఫ్యాక్టరీ పునః ప్రారంభించడం వల్ల ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఇది వరకు చెరుకు రైతులు కామారెడ్డి లోని షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించేవారు తద్వారా రైతులపై రవాణా ఖర్చులు అధిక భారం అవుతున్న నేపథ్యంలో వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఫ్యాక్టరీ చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.రైతులకు విత్తనాలు,సబ్సిడీ,మద్దతు ధర కల్పిస్తామని భరోసా కల్పించారు. 100% రైతులకు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలిపారు.ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించాలంటే రైతులు కనీసం 10 నుండి 15 ఎకరాలు చెరుకు సాగు చేయాలని కోరారు.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పై ఆధారపడి రైతులు వరి, మొక్కజొన్న పంటలు అధికంగా పండిస్తున్నారని వాటితో పాటు పరిస్థితులు కనుగుణంగా పంట మార్పిడి చేయాలని తద్వారా అధిక దిగుబడులు అందుతాయని తెలిపారు.స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ శాఖకు సీడ్స్, సబ్సిడీలు అందిస్తూ ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు.చెరుకు పంటలను డ్రిప్ పద్ధతుల ద్వారా పండిస్తే అధిక లాభాలు ఉంటాయని పేర్కొన్నారు. డ్రిప్ పద్ధతులను ఉపయోగిస్తే నీటి వినియోగం తగ్గి నీటి వనరులను కాపాడినట్లేనని పేర్కొన్నారు. ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన అనంతరం రైతుల చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ ఫ్యాక్టరీ వినియోగంలోకి రావాలంటే రైతులు 10 నుండి 15 వేల ఎకరాల చెరుకు సాగు చేయాలని కోరారు. స్థానిక రైతుల ఆసక్తి చూస్తే ఖచ్చితంగా మా అంచనాలకు మించి సాగు చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు.వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించాలని కోరారుసంబంధిత అధికారులతో చర్చించి సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు.వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రత్యక్షంగా చెరుకు ఫ్యాక్టరీని పరిశీలించిన అనంతరం రైతులు కమిటీ సభ్యులతో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. గమనించిన విషయం ఏమిటంటే ఇక్కడి రైతులు చెరుకు పండించడానికిసిద్ధంగా ఉన్నారని గుర్తించామని తెలిపారు.ఆదేశాలు మేరకు పునరుద్ధరణ పనులు త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.నిజం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ వినియోగంలోకి తీసుకురావాలంటే రైతుల ప్రోత్సాహం అత్యవసరం.10 నుండి 15 వేల ఎకరాల్లో చెరుకు సాగు చేసి ఫ్యాక్టరీ నిర్వహణకు తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న రైతుల ఆకాంక్షను నిర్వహించనున్న రాజకీయ నాయకులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు.నిజం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన నుండి నేటి వరకు ఈ ప్రాంతంలో చెరుకు పంట పండిస్తున్నామని రైతులు తెలిపారు.ఫ్యాక్టరీ మూతపడిన కూడా కొంతమంది రైతులు చెరుకు పండించే కామారెడ్డి లోని షుగర్ ఫ్యాక్టరీ కి తరలిస్తూ ఉన్నారని తెలిపారు.తద్వారా రైతులకు రవాణా ఖర్చులతో పాటు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ప్రభుత్వం చొరవ చూపి ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులకు ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో వ్యవసాయ భూమి చెరుకు పంటకు అనుకూలంగా ఉందని అధిక దిగుబడు అధిక దిగుబడులను సాధించి ఫ్యాక్టరీ నిర్వహణకు తోడ్పడతామని తెలిపారు.ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు అందుతుందని వరద కాలువ వల్ల భూగర్భ జలాలు ఈ ప్రాంతంలో మెండుగా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రాంతములో కోతుల బెడద ఎక్కువ ఉన్నందున అధికారులు తగు చర్యలు చేపట్టాలని రైతుల కోరారు.గత పది సంవత్సరాలుగా మూతపడిన ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించడం వల్ల రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు.ప్రభుత్వం సబ్సిడీలో విత్తనాలు రవాణా ఖర్చులు భరించాలనికోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులుసంబంధిత జిల్లా అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్26, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంము లోని పూరనిపేట లో కొలువై ఉన్న భక్తుల కొంగు బంగారం జగిత్యాల జగత్ జనని కోరిన కోరికలు తీర్చే అమ్మల గన్న అమ్మ జగిత్యాలను కాపాడుతున్న గాజుల పొచమ్మతల్లి దేవాలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 2025 సెప్టెంబర్26 శుక్రవారం రోజున ఉదయం సుమారు100 మంది మాత లచే ఘనంగా కుంకుమ పూజలు ఆలయ అర్చకులు అంగడిమటం చరణ్ ,ఆలయ కమిటీ వారిచే నిర్వహించారు.తదుపరి సాయంత్రం భక్తుల చే దీపోస్తవం కార్యాక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తుల తో పాటు ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు

# అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న దసరా నవరాత్రి వేడుకలు

**సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు**



**కోరుట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి**
కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో తేదీ 22 09 నుండి తేదీ 02 10 అక్టోబర్ వరకు నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఉత్సవమూర్తులకు కార్య సాఫల్యత కొరకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ సూక్తం లక్ష్మీ హోమం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఇట్టి హోమంలో పాల్గొన్న వారికి వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు సింహ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు పట్టణ పురవీధుల గుండా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇట్టి స్వామి వారిని దర్శించుకుంటే శక్తి బలప్రాప్తి లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్రాములు, పడాల వెంకటేశ్వరరావు, చౌటుకురి అంజయ్య, చిలుక గంగాధర్, భూమయ్య, మహేష్, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచార్య లు, భక్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు



**కోరుట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి శేష వాహనంపై పురవీధుల గుండా రథం సేవపై బయల్దేరగా మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# వన దుర్గ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**జన సముద్రంగా మారిన పట్టణము రోడ్లు**

**నియమ నిష్ఠలతో అమ్మకు బోనం సమర్పణ**



**జగిత్యాల టౌన్ ,సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణం లోని గంజ్ రోడ్ ప్రాంతంలో వంజరి రోడ్డు లో వనదుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు ఈ దసరా నవరాత్రుల లో ఒక రోజు జరుపుకునే ముఖ్యమైన పండగ ఇది ఈ బోనాల పండగ ఈ బోనాల పండుగ విశిష్టత ను సేవా సమితి సభ్యులు తెలుపుతూ దుర్గ దేవికి 'బోనం' అనే నైవేద్యాన్ని సమర్పించడం అనేది దేవి తన పుట్టింటికి వచ్చినట్లుగా భావించి ఆతిథ్యం ఇవ్వడం, కృతజ్ఞతా స్తుతిగా ప్రతిజ్ఞ నెరవేరినందుకు జరుపుకోవడం ఆనవాయితీ ఈ బోనాల పండుగ జరుపుకుంటాముఈ బోనాన్ని దేవికి ఆహార నైవేద్యంగా సమర్పిస్తారు 'బోనం' అంటే తెలుగులో భోజనం అని అర్థం ఈ బోనంలో భక్తులు బియ్యం తో వండిన అన్నం, పాలు, బెల్లం కలిపిన 'బోనం'ను తయారు చేసి అమ్మవారి కి సమర్పిస్తారు ఈ బోనంను కుండలకు రంగురంగుల వస్త్రాలతో అలంకరించి మట్టి కుండలో నియమ నిష్ఠలతో చేసిన బోనాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. దేవికి ఆతిథ్యం ఇవ్వడం వలన అమ్మవారు పుట్టింటికి వస్తుందని భక్తులు విశ్వసిస్తారు. కాబట్టి తమ ఇంటికి కూతురు వచ్చినట్లుగా ఆప్యాయతతో దేవికి బోనం సమర్పించి, స్వాగతం పలుకుతాము అని వివరించారు ఇందులో భాగంగా కృతజ్ఞత మరియు ప్రతిజ్ఞ దేవతకు చేసిన ప్రతిజ్ఞ నెరవేరినందుకు కృతజ్ఞతా స్తుతిగా ఈ వేడుకను జరుపుకుంటారు. వివిధ సమస్యల నుండి రక్షణ పొందడానికి లేదా కోరికలు నెరవేరడానికి చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడంఒకముఖ్య ఉద్దేశ్యం.ప్రకృతితో అనుబంధం ఈ పండుగలో ప్రకృతి దైవంగా భావించబడుతుంది ప్రకృతి వికృతి పదాలలో 'భోజనం' అనే పదానికి సంక్షిప్త రూపమే 'బోనం'. ప్రకృతిని దైవంగా భావించి, పర్యావరణాన్ని గౌరవించే సందేశాన్ని ఈ బోనాల పండుగ అందిస్తుంది. ముఖ్యముగా మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సు కొరకై ఈ బోనాల పండుగతో ప్రజలు తమ మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు కోసం, సమాజానికి చెడు శక్తుల నుండి రక్షణ కోసం దేవిని ప్రార్థిస్తారు అని సమితి సభ్యులు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో వనదుర్గ సేవ సమితి సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక ఐలమ్మ

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి**
తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ నిదర్శనం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్వర్గీయ శ్రీమతి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాడు నిజాం రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడి, దోపిడీ దారులను పారదోలారని, నాటి తిరుగుబాటు స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు అప్పటి నైజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి, హైదరాబాద్ సంస్థానాన్ని భారత సైన్యం సహకారంతో అఖండ భారత దేశంలో విలీనం అయ్యేంతవరకు వెనక తిరిగి చూడకుండా పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, సంఘ లింగం తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతి ఆణిముత్యం స్వర్గీయ ప్రధాని మన్మోహన్ సింగ్

**కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి**
భరత జాతికి దొరికిన ఆణిముత్యం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్వర్గీయ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ నీతి నిజాయితీకి మారుపేరని, ఉన్నత విద్యావంతుడని, నాడు పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా, అనంతరం దేశ ప్రధానమంత్రిగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే నేడు భారతదేశ అభివృద్ధికి ప్రధాన కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరమండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, జనార్ధన్, రిజ్వాన్, వసీమ్, లక్ష్మణ్, అశోక్, నవీద్, రామ్మోహన్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**బోయిన్పల్లి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి మండలం లోని రత్నం పేట గ్రామంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శంగ ఉండాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో రజక మండల ప్రెసిడెంట్ ర్యాగల్ల అంజయ్య, రత్నంపేట గ్రామ ప్రెసిడెంట్ ర్యాగల్ల రాజు వైస్ ప్రెసిడెంట్ ర్యాగల్ల రాములు ర్యాగల్ల కనకయ్య మాజీ వైస్ ప్రెసిడెంట్ ర్యాగల్ల బాలయ్య నరసయ్య ర్యాగల్ల వెంకటేష్ మల్లేశం రాగల్ల మైలారం దేవయ్య ర్యాగల్ల



దేమయ్య ర్యాగాల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మై వేములవాడ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-తెలంగాణ గల్ఫ్ సమితి వైస్ ప్రెసిడెంట్ బండపెల్లి ఎల్లయ్య**

**వేములవాడ, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టుఆధ్వర్యంలో దాతల సహకారంతో 1617 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 1617 రోజులకు చేరుకున్నాయి. శుక్రవారం రాజన్న ఆలయం వద్ద 200 మంది పేదలకు, అన్నార్తులకు, భక్తులకుసభ్యులుజిఅన్నదానం చేశారు. అన్న దాతలుగా జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని ఖాతార్ వాస్తవ్యులు ప్రేమ్ కుమార్ బొడ్డ హారిక గడ్డం దంపతులు, కుటుంబ సభ్యులు, కుమారుని జయంతి సందర్భంగా గంగాభవాని ఫర్నీచర్, ఎలక్ట్రానిక్స్ అధినేత దీటి వేణుగోపాల్ పద్మజ రాణి దంపతులు, అమ్మ జ్ఞాపకార్థం జనగామ శేఖర్ జనగామ శ్రీకాంత్ జనగామ తిరుమల్, కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు, ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష, సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ దానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. అనంతరంతెలంగాణా గల్ఫ్ సమితి వైస్ ప్రెసిడెంట్ బండపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని, ఏదానం చేసినా ఇంకా కావాలని అంటారని, అదే అన్నదానం స్వీకరించిన వారు కడుపు నిండగానే ఇంక చాలు



అంటారని, అదే అన్నదానంలోని గొప్ప తనమని తెలిపారు. ఇన్నిరోజులుగా అన్నదాన, సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులకు, ఇంతమంచి బృహత్తర కార్యక్రమానికి విరాళాలు అందిస్తూ, ఎంతో మంది పేదవారికి కడుపు నింపుతూ, ఆపత్తులో ఉన్నవారిని ఆదు కోవడానికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం నాకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా వచ్చినందుకు సంతోషమని, నావంతు కూడా గల్ఫ్ దేశం నుండి సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్ వొద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, నక్క వేణు, పసుల శ్రీధర్, సగ్గు రాహుల్, గొట్టం శ్రీనివాస్, దీటి వేణుగోపాల్, బండపల్లి ఎల్లయ్య, శివ చింతపంటి శ్రీనివాస్, గంప గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఎల్ లినాక్‌తో కేన్సర్ చికిత్సలో విప్లవం

**సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం. సునీత**

**కరీంనగర్, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):** క్యాన్సర్ చికిత్సలో ఖచ్చితత్వం, వ్యక్తిగతీకరణను కొత్త దశకు తీసుకెళ్లేందుకు అత్యాధునిక ఎంఆర్ఎల్ లినాక్ సాంకేతికతను దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ ప్రారంభించిందని. మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) సామర్థ్యాలను, లీనియర్ యాక్సిలరేటర్ (ఎల్ఐఎన్ఏసి) రేడియేషన్ థెరపీతో కలిపిన ఈ హైబ్రిడ్ పద్ధతి, క్యాన్సర్ కణితులపై నిఖరమైన లక్ష్యసాధనతో చికిత్స అందించగల విప్లవాత్మక మార్గంగా నిలుస్తోందని సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం. సునీత తెలిపారు. కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ "ఎంఆర్ఎల్ లినాక్ రోగుల ప్రాణాలను రక్షించడంలో కొత్త మార్గదర్శకాన్ని సృష్టిస్తుంది. మెదడు, కాలేయం, ప్రోస్టేట్, గర్భాశయం, రెక్టల్ వంటి అనేక రకాల క్యాన్సర్లకు అత్యుత్తమమైన మృదుకణజాల వ్యత్యాసాన్ని అందించే ఎంఆర్ఐతో కలిపిన రేడియేషన్ థెరపీ, కణితిని స్పష్టంగా గుర్తించి సున్నితమైన కణజాలాలను కాపాడుతుంది" అని ఆమె వివరించారు. సాధారణ సీటీ స్కాన్ల




మాదిరిగా అదనపు అయనీకరణ రేడియేషన్ మోతాదు ఉండకపోవడం, రోగుల భయాన్ని తగ్గించడంతో పాటు భద్రతను పెంచుతుంది. "తక్షణ చిత్రీకరణ ద్వారా రోజువారీగా కణితి ఆకృతి, స్థానాన్ని పరిశీలిస్తూ ప్రతి సెషన్‌లో చికిత్స పథకాన్ని సవరించుకునే అవకాశం కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఈ సాంకేతికతతో రోగులు తక్కువ దుష్ప్రభావాలతో, కచ్చితమైన డోసింగ్‌తో, త్వరితగతిన కోలుకునే అవకాశం పొందుతారని పేర్కొంది. కరీంనగర్ సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రోగులు హైదరాబాద్ హైటెక్ సిటీ యశోదలో ఈ అత్యాధునిక చికిత్సను పొందవచ్చని సూచించారు. ఎంఆర్ఎల్ లినాక్ సాంకేతికతతో క్యాన్సర్ నిరోధక వైద్యంలో కొత్తదనాన్ని ఆవిష్కరించిన యశోద హాస్పిటల్స్ ఈ ముందడుగు, దేశవ్యాప్తంగా రేడియేషన్ ఆంకాలజీకి నూతన దిశగా పరిగణించబడుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్**

**వేములవాడ, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):** వేములవాడపట్టణంలోచాకలి



ఐలమ్మ జయంతినిశుక్రవారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ %-% "సాకలి ఐలమ్మ రైతు%-%కార్మికుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహనీయురాలు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం అన్నారు. తెలంగాణలో దళిత%-%బహుజన మహిళా ఉద్యమాలకు దారి చూపిన ఐలమ్మ సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మానకొండూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండలం లోని కొండపల్కల గ్రామంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకారులను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట ఘటనలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మాజీ అధ్యక్షులు శాతరాజు సంపత్, శాతరాజు ముండయ్య, శాతరాజు శ్రీనివాస్, గట్టు శ్రీధర్, నల్లగొండ రాములు, సాదినేని సుధాకర్, వాసాల భానుచందర్, కొలిపాక రాయమల్లు, ఇజ్జగిరి రాజవీరు, దాసరి శ్రీనివాస్, దానవేణి కొమురయ్య, గట్టు లక్ష్మయ్య, మిరాల మొండయ్య, గట్టు రమేష్, దూలం కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

**కొనరావుపేట: సెప్టెంబర్.26(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జోరుగ కొనసాగుతున్నయి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలను రంగు రంగుల పూలతో అలంకరణ చేశారు అనంతరం అమ్మ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.



## చాకలి ఐలమ్మకు కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళి



**వేములవాడ, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోశుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్ లో ఉన్నటువంటి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ నాయకులు సంఘ స్వామి యాదవ్, అబ్దుల్ రజాక్, మైలారం రాము, మర్రిపల్లి రాజు, కొక్కుల రాజు, రాజేశం, నరేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలోమన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు



**వేములవాడ, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్ నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్, కొక్కుల రాజు, సాయిని అంజయ్య, మరిపెల్లి రాజు, తదితరులు ఉన్నారు.

## ఐడీఓసీలో జిమ్ ప్రారంభించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 26 (ప్రజా జ్యోతి):**
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన జిమ్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రారంభించారు. ఐడీఓసీలోని మొదటి అంతస్తులో జిమ్ ను ఏర్పాటు చేయగా, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పలువురు ఉద్యోగులతో సరదాగా టేబుల్ టెన్నిస్ ను కలెక్టర్ ఆడారు. అన్ని జిమ్ పరికరాలను పరిశీలించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్,డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘం అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి

**రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం**

**గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తాం**

**సర్వసభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి**



**చిగురుమామిడి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి తమ పాలకవర్గం శాయశక్తుల కృషి చేస్తుందని,రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సింగిల్ విండోచైర్మన్జంగవెంకటరమణారెడ్డిఅధ్యక్షతననిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నరసయ్య గడిచిన ఆరు నెలల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీలజమ,ఖర్చులనుసమావేశంలోచదివివినిపించారు. అనంతరం చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10కోట్ల 18లక్షల 37వేల రూపాయలను క్రాప్ లోన్ 3కోట్ల 35లక్షల 49వేల రూపాయల దీర్ఘకాలిక,కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని ఆర్థిక అభివృద్ధి చెందుతూ,తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8గ్రామాలలో మొత్తం 1లక్ష 33వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చెయ్యానున్నట్లు చెప్పారు. చిగురుమామిడి,ఇందుర్తి,రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందిస్తూ రైతులకు పటిష్టమైన చర్యలు ఇస్తున్నట్లుతెలిపారు. పాలకవర్గంకాలపరిమితిపొడిగించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సభ్యులు సభలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు తాళ్ళపెల్లి తిరుపతి,కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్,చాడ శ్రీధర్ రెడ్డి,పేరాల లక్ష్మి, బండి లక్ష్మి, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది శ్రీనివాస్, కుమారస్వామి,లింగయ్య,పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి**

**-పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**-పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్–26:**
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025–26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు. మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ. 8110/– ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ , రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. పత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకొని కి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయక

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ -26:** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ



రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 26:** మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాసీపీమాట్లాడుతూ.... పెత్తందార్లదురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ



పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తాం

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయి..

ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటాయి ..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..

కాంగ్రెస్ లో పలువురి చేరిక..

**కరీంనగర్, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే పార్టీని విజయ తీరాలకు చేర్చుతాయని, కాంగ్రెస్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అందె మమతతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాగుతున్నాయని కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తున్నదని పేర్కొన్నారు. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ నేతలు



రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నిరంగాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అధోగతి పాలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని రాజేందర్రావు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్యాల రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు నిమ్మల అంజయ్య, మల్యాల రాజాగౌడ్,సుందరగిరి గంగరాజు, పెంట శేఖర్, గుండ మల్లేశం, ఆరె మల్లేశం గౌడ్, దుర్గం అంజయ్య గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి

**... జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -26:** జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్రాప్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెగా పేరెంట్,టీచర్ సమావేశం

**విద్యార్థులు నిరాశకు గురికావద్దు - ప్రిన్సిపాల్ రామకృష్ణ**



**ధర్మారం26(ప్రజాజ్యోతి):** ధర్మారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.అనంత రామకృష్ణ శుక్రవారం రోజున కళాశాలలో మెగా పేరెంట్,టీచర్ సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఐఎఎస్,పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కళాశాల అభివృద్ధిని ప్రస్తుత,పూర్వ విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేశామన్నారు. రాబోయే వార్షిక పరీక్షలు పోటీ పరీక్షలలో మన కళాశాల విద్యార్థులు ఉన్నతమైన స్థితిని సాధించడానికి అధ్యాపకులు,తల్లిదండ్రులుఎల్లవేళలాప్రోత్సాహంఅందించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు నిరాశ గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు,విద్యార్థులతల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ

**- నాగెల్లి సాంబయ్య**

**రామగిరి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో



వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలం కేంద్రంలోని పన్నూరు ఎక్స్ రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త, రామగిరి మండల గౌరవాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు అందాలని, రజక సంఘాలు ఐక్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని, జనగామ జిల్లాకు ఆమె పేరు పెట్టాలని, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా జయంతి%-%వర్ధంతులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకలో మాదాసి శ్రీనివాస్, కొత్తపల్లి రాయమల్లు, ధర్ముల రాజయ్య, పున్నం సమ్మయ్య, చెలికట్ల మల్లేష్, ఉల్లంగుల రాజయ్య, కొల్లూరు రాములు, ధర్ముల చిన్న రాజయ్య, రవి రాజు, సదయ్య, పూల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుక.



**. ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ని వెంకటాపూర్ శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన మహిళా నిజాం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన తెలంగాణ వీరవనితకు పలువురు విగ్రహ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు జరిపిన .ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తోట ఆగయ్య , కృష్ణారెడ్డి, అందే సుభాష్, రాజ్ కుమార్ ,నరసింహారెడ్డి ,బాల్రెడ్డి, కదిరే భాస్కర్, పశువుల కృష్ణ, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తుది దశ పనులు పూర్తి చేయాలి

**తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝాఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

ఎల్లారెడ్డిపేట,/ రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 26 (ప్రప్రజా జ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తుది దశ పనులను పూర్తి చేయాలని, తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంకా మిగిలి ఉన్న వైరింగ్, పెయింటింగ్, ఇతర పనులను ఈ సెలవులు ముగిసేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన బోర్ ను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కొనరావుపేట:సెప్టెంబర్.26(ప్రజాజ్యోతి):**
కొనరావుపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ సాయుధ రైతు పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం బిజెపి ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్ నాయకులు జింక వెంకటి ఉపాధ్యక్షులు చింతల పరుశురాం బొల్లారం తిరుపతి బూత్ అధ్యక్షులు బోయిన నర్సయ్యా మోతుకు మోహన్ మల్ల వేణు విజయ్ ఆకుల నాగరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సయ్య పల్లి లో దుర్గ మాత మండపం వద్ద కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

**మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్**

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**
దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ కోరారు సుల్తానాబాద్ మండలంలోని నర్సయ్య పల్లి గ్రామంలో దుర్గ మాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ దుర్గ మాత ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరి పైన ఉండాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు తిరుమల రావు , మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు, పురుషోత్తమ రావు , అశోక్ రావు , గ్రామ పెద్దలు, దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళ లు భక్తులు, యువత



పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ప్రతినిధులకు దిశా నిర్దేశం

**ధర్మారం సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గం,33జిల్లాలఅధ్యక్షులు,నియోజకవర్గాలఅధ్యక్షులు,మండలాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో సేవాదళ్ యొక్క లక్ష్యాలు,పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కష్టపడలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడాలని,రాబోయే ఎంపీటీసీ,జెడ్పిటిసి,సర్పంచ్ ఎలక్షన్లలో మన అభ్యర్ధులను గెలిపించుకోవాలని దిశ నిర్దేశం చేసినట్లు ధర్మారం మండలానికి చెందిన పెద్దపల్లి జిల్లా సేవా అధ్యక్షులు బోల్లి స్వామి తెలిపారు.ఇరుగురాల మహేష్,పార్టీ కార్యకర్తలు



పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు రిజర్వేషన్లు ఖరారు

**నేడు నోటిఫికేషన్ విడుదల**

**కరీంనగర్, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):**
జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను 17 దుకాణాలు గీత కార్మికులకు, 9 మద్యం దుకాణాలు ఎస్సీ కేటగిరీకి రిజర్వ్ చేశారు. 94 దుకాణాల్లో ఏయే దుకాణాలు గీత కార్మికులకు, ఎస్సీలకు రిజర్వ్ చేయాలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేశారు.జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణదారుల ప్రస్తుత కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ 30 న ముగియనంది. డిసెంబరు 1, 2025 నూతన టెండర్లు దారులను ఖరారు చేసేందుకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు.టెండర్ లో పాల్గొనేందుకు మూడు లక్షలు నాన్ రిఫండబుల్ అమౌంట్ డిపాజిట్ చేయాలన్నారు. 50 లక్షల రూపాయలు టెండర్ కి సంబంధించి 11 షాపులు 55 లక్షలకు టెండర్స్ సంబంధించిన 40 షాపులు 65 లక్షల టెండర్ కి సంబంధించి 43 షాపులు వేలంపాటలో ఉన్నాయన్నారు. అర్బన్ 21 రూరల్ 26 తిమ్మాపూర్ 14 జమ్మికుంట 16



హుజరాబాద్ 17 మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహిస్తామన్నారు.అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావుసిఐలు జి.రాము ఎస్.అశోక్, ఎస్.బాబా, ఎస్ఐలు మహమ్మద్ ఇషాఖ్ పాషా, విజయ్ ఎక్సైజ్ సిబ్బంది అనిల్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకులు

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి ):**
చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని జిల్లా ఎస్పీ



కొనియాడారు.. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి,ఏ.ఓ పద్మ,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజనుల పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ

## కేంద్ర మంత్రి బండి సంజయ్

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.చాకలి ఐలమ్మ పోరాటం భూమి కోసమే కాదు. నిజాం పాలనలో మహిళలు, రైతులు, బహుజనులు ఎదుర్కొన్న అంతులేని వివక్షను ఎదురించిన వీరనారి. తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాటాల స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ" అని అభివర్ణించారు. "అరెస్టులు, జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ నిజాం బానిసత్వానికి తలొగ్గకుండా సాగుచేసిన భూమిపై హక్కుల కోసం రైతులతో కలిసి ముందుండి పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకోవడమంటే తెలంగాణ



రైతాంగ, బహుజనుల, మహిళల ఆత్మగౌరవ పోరాటాన్ని భావి తరాలకు తెలియజేయడమేనని పేర్కొన్నారు.

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

## -జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాలమధ్యబతుకమ్మసంబరాలుఅంబరాన్నంటాయి. ఈయొక్క కార్యక్రమానికి జిల్లా హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని



పంచుకున్నారు.మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అలాగే అందంగా,సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఏ.ఓ పద్మ,ఎస్.ఐ లు ,సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**ఇల్లందకుంట,సెప్టెంబర్26( ప్రజాజ్యోతి ):** మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీలు చేశారు. ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ..



మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్‌నిబంధనలు ాటించకపోయినా, సరైన పత్రాలు లేకున్నా, మైనర్ల కి వాహనాలు ఇచ్చిన లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ఉమెన్ బ్లూ కోల్ట్స్‌కమీషనరేట్ లో మహిళా బ్లూ కోల్ట్‌విధులు ప్రారంభం

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి:** మహిళా భద్రత కోసం ఉమెన్ బ్లూ కోల్ట్స్ టీంలను ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,కరీంనగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఉమెన్ బ్లూ కోల్ట్స్ విధులు ప్రారంభించి సిబ్బందికి ద్విచక్ర వాహనాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అందజేశారు.కమీషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మహిళ బ్లూ కోల్ట్స్ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు,శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకంగా మారుతోందని పేర్కొన్నారు.వీరు బ్లూ కోల్ట్స్ సేవల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, వారు బీట్ పెట్రోలింగ్,వాహన ‍నిఖీలు,డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడం వంటి విధులను మరింత వేగంగా,సమర్థవంతంగానిర్వహించేందుకుఅవకాశం ఉంటుందని ఉన్నారు,బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు,తదితరులు పాల్గొన్నారు,

# వైభవంగా బతుకమ్మ సంబురాలు

## ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ఆడిపాడిన మహిళా అధికారులు, సిబ్బంది



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 26 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించగా, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బంది ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీవై ఎస్ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లత, భారతి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్ లాంగ్వేజి శిక్షణ అభినందనీయం

## ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి పనితీరు భేష్

## సంస్థ వైస్ చైర్ పర్సన్ శాంతి కుమారి



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26( ప్రజాజ్యోతి):** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం పరిధిలోని కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఆ సంస్థ వైస్ చైర్ పర్సన్ శాంతి కుమారి శుక్రవారం సందర్శించారు. ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఇస్తున్న శిక్షణల వివరాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య అభివృద్ధికి కేంద్రంలో ఇచ్చిన శిక్షణ వివరాలను తెలిపారు. సైన్ లాంగ్వేజి శిక్షణ గురించి వైస్ చైర్ పర్సన్ వివరాలు అడిగారు. ఈ శిక్షణ కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది, బధిర విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలతో నిరంతరం కమ్యూనికేషన్ అవసరమైన ఉద్యోగులు, అధికారులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు బ్యాచీలలో శిక్షణ పూర్తి చేసామని, మరింత మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛంద సంస్థ సహకారంతో శిక్షణ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ని వైస్ చైర్ పర్సన్ శాంతి కుమారి అభినందించారు. ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, శిక్షణ విధానం, శిక్షణకు అవసరమైన ఉద్యోగుల ఎంపిక తదితర వివరాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం



**చొప్పదండి, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పారిశుద్ధ కార్మికులకు, త్రాగునీటి విభాగాల కార్మికులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. వైద్యాధికారి సురేందర్ మాట్లాడుతూ పారిశుద్ధ సిబ్బంది పనివేళలో తగిన ఆహారం తీసుకోవాలని దుమ్ము ధూళి మురికి నుండి రక్షణకు తగు కవచాలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి




**కోనరావుపేట: సెప్టెంబర్.26(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన మేరుగు పోశవ్వ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కు ను శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు చెక్కు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబోయిని తిరుపతి యాదవ్. గ్రామ శాఖ అధ్యక్షులు బొలగం కమలాకర్ ఎర్ర అంజి మెరుగు చందు వీరబోయిన బాబు మెరుగు వెంకటేశం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**చొప్పదండి, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మను నిమజ్జనం చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శరత్ చంద్ర ప్రకాష్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు అధ్యాపకురాలు కే. సబితా రాణి, అధ్యాపకులు కె. శ్రీధర్, టి .భరణి, డి.అనిత, ఏ. ఐలయ్య, డి .మనోహర్ స్వామి, జె .రాజేందర్ రెడ్డి రాజశేఖర్, రాజమౌళి ,హరిక, పద్మ, రాజేశ్వరి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ లో కంచర్ల వాసి మృతి



**వీర్నపల్లి సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన దేవుళ్ళ హనుమంతు శుక్రవారం తెల్లవారుజామున బహరాన్ లో ఆకస్మాత్తుగా తీవ్ర గుండెపోటు అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతనికి భార్య సుమలత ,కూతురు హిందూస్ ,లాస్యలు ఉన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కంచర్ల మాజీ సర్పంచ్ రమేష్ కోరారు .స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చొరవ చూపి భారత్ రాయబార కార్యాలయం ద్వారా మృతదేహాన్ని భారత దేశానికి వచ్చే విధంగా చూడాలని కంచర్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# సుద్దాలలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చల్మెడ



**కోనరావుపేట:సెప్టెంబర్.26(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెను గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే రజక సంఘం అధ్యక్షులు అల్వాల మల్లేశంను,రజక కులస్తులను శాలువతో సన్మానించరు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గ్రామ నాయకులు కచ్చకాయల మహేష్,సుమన్, ప్రదీప్, అన్వేష్,అభి,మంతెన సంతోష్,గోపు పర్షరాములు, గంగాధర్,రజక సంఘం నాయకులు ఆలువల రవి, రమేష్,నాయకులు ఉప్పుల ఆంజనేయులు కాదాసు నరసయ్య, కాదాసు అంజయ్య,మాసం బాబు, రాకేష్,ఎర్రబెల్లి నాగరాజు, మాసం సురేష్,సుంకరి మల్లేశం,చిలవేరి కిషన్, అలవాల తిరుపతి,రమేష్ రజక సంఘ కుల సంఘం సభ్యులు యూత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుడిసె సదానందం



**వేములవాడ, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి, గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా, ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన ఇరువురు ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొనసాగాలని నిర్ణయించారు. మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ పద్మావతి మాట్లాడుతూ తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులను ఆరాధించే సంస్కృతి ఒకే ఒక తెలంగాణ రాష్ట్రంలోఉంది, ప్రతి ఒక్కరూ సాంప్రదాయ పాటించాలని ఎన్ని ఉన్నత శిఖరాలను అవరోధించిన భాష, సంస్కృతి ఆచార వ్యవహారాలను గౌరవించాలని విద్యార్థిని విద్యార్థులకు ఇతువు పలికారు . జూనియర్ కళాశాలలో జాతీయ సేవా సంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బాల బాలికలు బతుకమ్మ ఆటపాటతో ఉర్రూతలూగించారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గజ్జల గంగాధర్ అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ ,తెలుగు కవి అధ్యాపకులు వాసరవ వేణి పరుశరాములు ,మాదాసు చంద్రమౌళి ,చెరుకు భూమక్క , నీరేటి విష్ణు ,జ్యోతుల శ్రీనివాస్, రవిచంద్ర ,సౌమ్య ,గౌతమి, భోజనేతర సిబ్బంది విమల్ కుమార్ ,తాజుద్దీన్, షాహిద్ సుల్తాన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండలంలో పోలింగ్ అధికారులకు శిక్షణ



**నల్లబెల్లి /సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** రెండో సాధారణ ఎన్నికల 2025 నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నల్లబెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణను సుధాకర్. సతీష్ టివోటి లచే రిటర్నింగ్ ఆఫీసర్లకు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు, పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. డివిజనల్ ఎలక్షన్ పరిశీలన అధికారి రాజీవ్. ప్రధాన అతిథిగా హాజరై సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో పసర గొండ రవి. ఎంఈవో అనురాధ, సూపర్ డెంట్ ఎండి అభిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదామణి, జూనియర్ అసిస్టెంట్ శైలేజా, పరమజ్యోతి, టైపిస్ట్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ పాల్గొన్నారు.